
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 26 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ప్రజలకు మెరుగైన సేవలు : కాకాణి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో అత్యాధునిక సాంకేతికత కలిగిన కమాండ్ కంట్రోల్ సెంటర్ తో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలిగామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ విభాగాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. తొలుత మంత్రికి కమిషనర్ వికాస్ మర్మత్ పూర్ణ కుంభంతో స్వాగతించారు. మంత్రితో పాటు ఎంపిలు ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఉన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కొండ్రెడ్డి రంగారెడ్డి, వివిధ డివిజనుల కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న మంత్రి

కృష్ణపట్నం పోర్టులో టెర్మినల్ సర్వీసుల తరలింపుపై

దుష్ప్రచారం నమ్మొద్దు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి - యథావిధిగా సర్వీసులు కొనసాగుతాయని వెల్లడి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కృష్ణపట్నం పోర్టులో కార్యకలాపాలు ఆగడం, కంటైనర్ టెర్మినల్ తరలిస్తారని వస్తున్న అవాస్తవాలు, దుష్ప్రచారాలు నమ్మొద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది పోర్టుకు కార్గోల ద్వారా రూ. 72 కోట్ల పన్నులు వస్తే ఈ సంవత్సరం ఇప్పటికే రూ. 80 కోట్ల పన్నులు రూపంలో వచ్చాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కేరాయి సోమిరెడ్డి పై నేనే పోటీ చేస్తాను.. సోమిరెడ్డి పై మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేరాయి సోమిరెడ్డి లాంటి వారు కృష్ణపట్నం పోర్టు పై చేస్తున్న ఆరోపణలు అన్నీ దుష్ప్రచారాలేనని మండిపడ్డారు. కృష్ణపట్నం పోర్టు లో టెర్మినల్ తరలించినా, ఉద్యోగాలు తీసివేసినా, పోర్టులో స్థానికులకు ప్రాధాన్యత లేకున్నా, పోర్టు అభివృద్ధి చేయకపోయినా అధికార పార్టీకి చెందిన తానే పోర్టు ముందర కూర్చుని నిరసన చేస్తామని స్పష్టం చేశారు. స్థానికంగా తన నియోజక వర్గ ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమన్నారు. కృష్ణపట్నం పోర్టు ప్రతి నెల, ప్రతి ఏడాది దినదినాభివృద్ధి చెందుతుందని, కంటైనర్ లావాదేవీలు కృష్ణపట్నం పోర్టు లో కొనసాగిస్తామని పోర్టు యాజమాన్యం ప్రకటించిన ఆధారాలను మీడియా ముందు ప్రదర్శించారు. మార్కెట్ ట్రెండ్ ను బట్టి తేడాలు ఉండొచ్చు గానీ, ఉద్యోగులను తగ్గించడం జరగ దన్నారు. కొత్త అవకాశాలతో ఏపిలో వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. వ్యాపారం పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి పెరుగుతున్నదే గాని ఎలాంటి నష్టం లేదని పోర్టు అధికారులు విడుదల చేసిన నివేదికలో తెలిపినట్లు వివరించారు. 1920-21 ఆర్థిక సంవత్సరంలో 3,81,82,305 మెట్రిక్ టన్నుల కార్గో జరగగా 46 కోట్ల 6 లక్షల రూపాయలు రాయల్టీగా వచ్చిందని, 21-21 లో 4,01,20,119 మె.ట. కార్గో జరగగా 54 కోట్ల 89 లక్షల రూపాయలు రాయల్టీగా వచ్చిందని, 22-23లో 4,82,56,939 మె.ట. కార్గో జరగగా 72 కోట్ల 2 లక్షల రూపాయలు రాయల్టీగా వచ్చిందని, 23-24 లో 5,78,16,997 మె.ట.కార్గో జరగ 88 కోట్ల 91 లక్షల రూపాయలు రాయల్టీగా వచ్చిందని పోర్టు అధికారులు వివరించారన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కేవలం డబ్బుల కోసం ఎన్నోసార్లు కృష్ణపట్నం పోర్టు యాజ మాన్యాన్ని బెదిరించారని ఆరోపించారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం సోమిరెడ్డిని పట్టించు కోకపోవడంతో కృష్ణపట్నం పోర్టు పై సోమిరెడ్డి ఆరోపణలకు దిగుతున్నా డన్నారు. కేరాయి సోమిరెడ్డి లాంటి వారు చేస్తున్న ఆరోపణలన్నీ దుష్ప్రచారాలేనని, ఎవ్వరూ నమ్మవద్దని, పోర్టు అభివృద్ధి, ప్రజలకు అండగా నిలిచేందుకు, ఉద్యోగుల భద్రత కోసం ఎప్పటికి కట్టుబడి పని చేస్తానన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సభ్యత్వ నమోదు కార్యక్రమం

డివైఎఫ్ఐ సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ ఆదివారం ఒక్కరోజులో 15వేల డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు చేయాలన్న లక్ష్యంగా నిర్ణయించినట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ పేర్కొన్నారు. గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రూరల్ జనరల్ బాడీ సమావేశం వేదాయ పాలెం మన్సూర్ భవన్‌లో నిర్వహించారు. ఆనవాయితీగా "ఒక్క రోజులోనే సభ్యత్వ నమోదు" కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తల కష్ణయ్య, మాజీ నాయకులు వీర్ల శ్రీనివాసులు, ఎం. సుధాకర్ గార్లు సందేశాన్ని ఇచ్చారు. డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంగదారి శ్రీనివాసులు, కండె కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గోను చైతన్య రూరల్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలోని డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గన్నారు

27న వైఎస్ షర్మిల రాక

ప్రజాశక్తి-నెల్లూరు :నూతన పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రాకను పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అందుకు తగ్గ ఏర్పాట్లను డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పరిశీలిస్తున్నారు. 27 న శనివారం పిసిసి హోదాలో తొలిసారిగా జిల్లాకు వస్తున్న వై.ఎస్.షర్మిల రాకను పురస్కరించుకొని అతిథులకు, అభిమానులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నెల్లూరు అర్బన్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గురువారం రాష్ట్ర సంఘం విజయవాడలో చేపట్టదలచిన ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వని కారణంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మునిసిపల్ ఉపాధ్యా యులకు వెంటనే ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని వారికి పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఉన్న సెకండరీ గ్రేడ్ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని ఉపాధ్యాయులు కొరతను తీర్చాలన్న డిమాండ్లతో రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.వి శేషులు జీవి చలపతి శర్మ అసోసియేట్ అధ్యక్షులు ఎంసి. అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు ఎన్. మధుసూదన్ రావు, కె.నాగిరెడ్డి ,ఎస్‌కె..ఖాజావలి, నగర అధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

కేన్సర్ నివారణపై

గ్రామీణ వైద్యులకు అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని గ్రామీణ వైద్యులైన పిఎంపి, ఆర్ఎంపి, వైఎస్ఆర్ ఆరోగ్య విభాగం, వైఎస్ఆర్ ఆర్ఎంపి సభ్యులు క్యాన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేకల వెంకటరమణయ్య పేర్కొన్నారు. గురువారం, రామచంద్రారెడ్డి హాస్పిటల్‌లోని డాక్టర్ రమణయ్య చాంబర్‌లో గ్రామీణ వైద్యులు ఏర్పాటుచేసిన కేన్సర్‌పై అవగాహన, విజయవాడలో జరిగే గ్రామీణ వైద్యుల మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో మారుమూల ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నది గ్రామీణ వైద్యులేనన్నారు.అటవీ ప్రాంతాల్లో, సముద్ర తీరాల్లో సైతం వీరిసే వలవల్లనే ప్రజలు ఆరోగ్యంతో ఉన్నారనేది వాస్తవమన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని, వారి కుటుంబంలో ఒకరిగా వీరు వైద్యసేవలు అందిస్తున్నారని, వారులేని ప్రాంతం ఏదిలేదని, ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యంపైనే వీరు శ్రద్ధవహించి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అటువంటి వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు వారి ఐక్యతను చాటేందుకు ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడలో భారీర్యాలీ జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా జవాబులేని ప్రశ్నగానే క్యాన్సర్ మిగిలిపోయిందని, రకరకాల కేన్సర్లతో ప్రజలు మత్యువాత పడుతున్నారన్నారు. చెడు అలవాట్లు, వంశ పారంపర్యం, కాలుష్యం, భోజన అల వాట్లులో వచ్చిన మార్పులు, అవగాహనా లోపం వల్ల క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు పెరుగు తుందన్నారు. అటువంటి దానిని నివారించేందుకు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డాక్టర్ ఎం.వి.ఆర్ ను శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు . గ్రామీణ వైద్యుల జిల్లా నాయకులు కే. రవీంద్ర బాబు, ఎం. రోజారాణి, షేక్ గౌస్ బాషా, శాఖవరపు వేణుగోపాల్, చిట్లూరు వీరయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, విజయకుమార్ ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎపి ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలల

మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'కంచర్ల'

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఇంజినీరింగ్ కళాశాలల మేనేజిమెంట్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. 300 మందికి పైగా కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లో సూచనలు సలహాలు అందిస్తోందన్నారు.



రహదారి భద్రత్రపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాల విద్యార్థులతో కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి ఎస్ కె ఎమ్‌డి రఫీ ఆధ్వర్యంలో పట్టణంలోని మాచవరం రోడ్డులో ఆక్స్‌ఫర్డ్ కళాశాల నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. రఫీ మాట్లా డుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలన్నారు. విద్యార్థులు, యువకులు టూ వీలర్స్ మీద వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నివారణకు సహరిం చాలని కోరారు. టౌన్ ఎస్.ఐ హనీఫ్ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయకూడ దన్నారు. విద్యార్థులందరూ ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షావుల్ హమీద్,ఇర్ఫాన్ ఉన్నారు.



దుస్తులు పంపిణీ

కందుకూరు : ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ల కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారు గురువారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, నల్లమల్లి శ్రీనివాసులు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో ఊరి బయట సుందరయ్య నగర్ లోని పేద పిల్లలకు నూతన వస్త్రములు, మధిర ఆదరణ అనాధ వద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం, వస్త్రాలు పంపిణీ చేశారు. నల్లమల్లి శ్రీనివాసులు మాట్లాడారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు (వాసవి క్లబ్ సెక్రటరీ) పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోట కట్టవీధి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత (దివ్యాంగుల) కేంద్రాన్ని రాష్ట్ర ప్రత్యేక విద్య అసిస్టెంట్ కోఆర్డినేటర్ జి మల్లికార్జున గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లికార్జున భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారు? ప్రతి వారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారా, లేదా? తదితర అంశాలపై మండల ఐఈఆర్టీలు కూనం ఉదయలక్ష్మి, కోటేశ్వరరావును అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కూనం సుబ్బారెడ్డిని కలిసి పరి శీలనలోని అంశాలను గురించి వివరించారు. ఆయన వెంట మండల సిఆర్ఎంటీ ఎం.వి రమణారెడ్డి ఉన్నారు.

కమిషనర్‌కు అవార్డు

నెల్లూరు సిటీ : 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 'బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్' ను అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం, విజయం సాధించడంలో నెల్లూరు కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన నిరంతర మార్గదర్శకత్వం ముఖ్యమని తెలిపారు. 117- నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి ఏ.ఈ. ఆర్.ఓలు, బి.ఎల్.ఓ సూపర్‌వైజర్లు, బి.ఎల్.ఓలు, ఎన్నికల విభాగం ఆపరేటర్ల కషికి అంకితం చేయబడిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

27 నుంచి ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 9 వరకు గ్రామ సచి వాలయాలల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతాయని తహశీల్దార్ టి.ప్రసాద్ చెప్పారు. మండలంలో 19 లే అవుట్ల ద్వారా 738 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, వారం దరికి ఆయా గ్రామాల్లోనే సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ రిజిస్ట్రేషన్లు చేయిం చుకోవాలన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో దోమల నివారణ చర్యలు వారంలోపు అధికారులు చేపట్టకపోతే సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టిడి చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హెచ్చరించారు. గురువారం నగర, రూరల్ నియోజకవర్గ పరిధిలో దోమల సమస్య పరిష్కరించాలని, యుద్ధ ప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు దోమతెరలతో, దోమల బ్యాట్లను చేతపట్టుకొని వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విఆర్‌సి సెంటర్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ జరుగుతున్న సందర్భంలో ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఐద్వా జిల్లా ,నగర కార్య దర్శులు షేక్ మస్తాన్ బి, కత్తి పద్మ లు ప్రసంగిస్తూ నగరంలో దోమలు విజం భిస్తున్నా యన్నారు. దోమల బెడద తట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. విష జ్వరాలు,అంటు వ్యాధులు, చర్మవ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. నగరపాలక సంస్థలో పారిశుద్యం,డ్రైనేజీ,దోమల నిర్మూలన కోసం ప్రతి సంవత్సరం వందల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్లలో ఎక్కడ కూడా సైడ్ కాలువలలో బేటెక్స్ ఆయిల్ స్ప్రే చేయడం, మురికి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ చేయడం లాంటి చర్యలు నిర్వహించడం లేదన్నారు. నెల్లూరు చెరువు నుంచి నగరంలో గుండా వెళ్లే ప్రధాన పంట కాలువలు వ్యర్థాలతో నిండిపోయి దోమల ఉత్పత్తి కేంద్రా లుగా తయారయ్యి ఉన్నాయన్నారు. వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టి దోమల సమస్య పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. దోమల నిర్మూలన కోసం వెచ్చించిన నిధులపై విచారణ జరపాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడడం సరైన పద్ధతి కాదన్నారు. గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో సింహపురిని దోమలపురిగా మార్చిన ఘనత వైసిపి పాలకులకు దక్కుతుందన్నారు. దోమల బెడదని తట్టుకోలేక ప్రజలు వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు మూలం.ప్రసాద్,ఆర్ శ్రీనివాసులు, చిరంజీవి,రషీద్ శాఖా కార్యదర్సులు అల్లంపాటి శ్రీనివాసుల రెడ్డి,సుధాకర్ రెడ్డి, సుధాకర్, జమ్ముల శ్రీనివాసులు, ఫయాజ్, భాగ్యమ్మ, మట్టిపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సీనియర్ నేత నరసయ్య మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం ఇస్కపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ కామ్రేడ్ (పాపిరెడ్డి పాలెం భూపోరాట క మిటీ సభ్యుడు) కొరివి నరస య్య (75) గురువారం మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నరసయ్యకు కుటుంబ సభ్యు లు నెల్లూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు ఇ ప్పించారు. అయితే ఆయన ఆ రోగ్యం మెరుగు పడకపోగా మ రింతగా విషమించింది. దీంతో నరసయ్య మృతి చెందారు. ఆయన పాత తరం సిపిఎం నేతగా పార్టీలో గుర్తింపు ఉంది. ఎన్నో ఉద్య మాలలో పాల్గొ న్నారు. ముఖ్యంగా నిరుపేదల కోసం సిపిఎం చేపట్టిన భూ పో రాటల్లో నరసయ్య ఎంతో చు రుకైన పాత్ర పోషించారు. అయన జైలుకు కూడా వెళ్ళి వచ్చారు. నరసయ్య భౌతిక ఖాయాన్ని సిపిఎం పార్టీ నాయకులు సందర్శించి, అంత్యక్రియల్లో పాల్గొని నివాళి అర్పించారు.నివాళి అర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, పోట్టేపాలెం చంద్రమౌళ్లి, దయాకర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారూబోయిన రాజా, బండి శౌరి, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశీన పరశురామయ్య, ఈపూరు లక్ష్మయ్య, రాధయ్య, ప్రభావతమ్మ, తాతయ్య తదితరులు ఉన్నారు.



నరసయ్య భౌతికఖాయం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు :భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యంత విలువైన ఓటుహక్కును నైతిక విలువలతో ప్రతిఒక్కరూ విని యోగిం చుకుని ప్రజాస్వామ్య అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజల్వనతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్‌వో లవన్న, ఆర్డీవో మలోల ప్రారంభించారు. ముందుగా గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు గొప్పతనాన్ని తెలుపుతూ నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగర ప్రజలకు ఓటు విలువ మరొకసారి గుర్తుచేసేలా నిర్వహించారు. నుడా వీసీ బాపిరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ సుబహాన్, మున్సిపల్ అడిషనల్ కమిషన్ శర్మద, రూరల్, అర్బన్ తహశీల్దార్లు నిర్మలానంద బాబా, సోమ్లానాయక్, ఎంఇవో తిరుపాల్, ఎన్ఐసి డిఐఓ సురేష్, డిటిసిపివో దేవీకుమారి, రెవెన్యూ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కు గొప్పది : ఎస్‌పి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి ఎస్‌పి డాక్టరు కె. తిరుమలేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అధికారులు సిబ్బందిచే 'భారత దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్ర దాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు.

కందుకూరు :జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్భంగా స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పౌరశాస్త్ర అధ్యాపకులు ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓరుగంటి వెంకటే శ్వరరావు పర్యవేక్షణలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఓటరు దినోత్సవం యొక్క ప్రత్యే కతను ఓటు విలువ గురించి అధ్యాపకులు ఓరు గంటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క వ్యక్తికి ఓటు హక్కు ప్రభుత్వం కల్పించినదని తెలిపారు. అధ్యాపకులు మస్తాన్వలి ,చుండూరి బాబురావు, కలగట్ల హజరత్ అయ్యా ,బి వి కాశీ రత్నం, పరుచూరి ఉష శిరీష అధ్యాపకేతర సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్ టి సుబ్బారావు ఉన్నారు. టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ మరియు రాజనీతి శాస్త్ర విభాగాల అధ్వర్యంలో ఐక్యుఏసి సహకారంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్.రవి కుమార్ మాట్లాడారు.

లింగసముద్రం : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల సమయంలో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహ శీల్దార్ టి.ప్రసాద్ తెలిపారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి లింగస ముద్రం లోని కోటయ్య సమాధి మీదగా ప్రధాన వీధుల్లో ర్యాలీ చేస్తు ప్రజలకు అవగాహన కల్పించారు. వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, ఎపిఒ సమీర్,పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, ఉపాధ్యా యులు కె వెంకటేశ్వర్లు ,క్రిష్ణకుమార్,కె.ప్రభాకం ఉన్నారు.



కందుకూరులో..

వలేటివారిపాలెం : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. తహశీల్దార్ సుం దరమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకుని, రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు విని యోగిం చుకోవాలని కోరారు. ఎంపిడిఒ రఫిక్ అహ్మద్ మాట్లాడారు. మండల సర్వేర్ వీఆర్వో మల్లేశ్వరి ఆర్ ఐ నరసయ్య సెక్రెటరీ స్వాతి ఉన్నారు.

నెల్లూరు అర్బన్: నెహ్రూ యువ కేంద్రం, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నెల్లూరులోని శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కళాశాలలో "జాతీయ ఓటరు దినోత్సవం" సందర్భంగా అవగాహన దినోత్సవం జరిగింది. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు మాట్లాడారు.

ఉలవపాడు :ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై సుధాకర్ బాబు మాట్లాడారు.



లింగసముద్రంలో...

టిడిపి, జనసేన ప్రచారం

నెల్లూరు అర్బన్ :నెల్లూరు నగర ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ చెత్త రాజకీయాలు చేస్తున్నారని, ఆయన ప్రోద్భలంతోనే 48వ డివిజన్‌లో ఉన్న టిడిపి కార్యాలయాన్ని మూయించారని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం నగరంలోని 48వ డివిజన్‌లోని విఘ్నేశ్వరపురంలో నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు తో కలిసి ఆయన జనం కోసం జనసేన కార్యక్రమం, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు సాయిమోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, జనసేన డివిజన్ ఇన్‌చార్జి కనగలూరు సురేష్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మల్లికార్జునపురంలో వైసిపికి భారీ షాక్ తగి లింది. భారీ సంఖ్యలో వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ నెల 4వ తేదీ ఈ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు. కాగా టిడిపి కార్యక ర్తలు వైసిపిలో చేరి నెల తిరగ క ముందే వారే తిరిగి టిడిపిలో చేరడం గమనార్హం. వెంపు లూరు కష్ణయ్య గౌడ్, గద్దె సు రేంద్రల ఆధ్వర్యంలో వైసీపీ కా ర్యకర్తలు మారుబోయిన కాశీ విశ్వనాథ్, మన్నెం పుట్ట య్య గౌడ్, వెంపులూరు ప్రసాద్ గౌ డ్, నాశిన సురేష్ గౌడ్, ము ట్టెంబాక రమణయ్య, వెంపు లూరు మోహన్ గౌడ్, కత్తి సు బ్బరాయుడు, శీలం శ్రావణ్ కు మార్, బూదూరు బుజ్జయ్య, యాటగిరి మణి, తుపాకుల శంకర్, చింతకూటి సుబ్రమ ణ్యం, కర్రా రాజేష్, బర్రె ఆకా ష్, ఇండ్ల కష్ణ, మరో 50 కు టుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి రాష్ట్ర కా ర్యదర్శి బొమ్మి సు రేంద్ర, క్లస్టర్ ఇంచార్జి కోడూరు శ్రీని వాసులు రెడ్డి, తాళ్లూరు వెంకట రమణయ్య, జీవరత్నం ఉన్నారు.

విద్యార్థినికి అస్వస్థత

ప్రజాశక్తి ఉలవపాడు : ఆడుదాం.. ఆంధ్ర ప్రోగ్రామ్‌లో భాగంగా కందుకూరు నియోజ కవర్గంలో బుధవారం నిర్వహించిన ఆటల పోటీలకు సంబంధించి కబడ్డీ ఆట నిర్వహణ సమయంలో ఉలవపాడు మండలం కరేడు పంచాయితీ టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి చెందిన వాయల రోహిణి ఆట సమయంలో అనారోగ్యానికి గురువారం గురైంది. ఆ పాపను కందుకూరు వైద్యశాలలో చేర్పించగా అక్కడ వైద్యులు ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాపకి వైద్య పరీక్షలు అన్నీ చేయించి మహిధ రెడ్డి వైద్యశాల డాక్టర్ తో మాట్లాడి మొత్తం డబ్బులు చెల్లించి స్వగ్రామైన టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి పంపించారు.

విద్యార్థులకు అట్టలు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని ఎస్‌సి బాలుర హాస్టల్, పాత ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలోని ఎస్‌సి బాలికల హాస్టల్లో(దాచూరు) లోని పదో తరగతి విద్యార్థులకు పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు దంపతులు పరీక్ష అట్టలు స్కేల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పొదలకూరు ఎఎస్ డబ్ల్యూ ఓ నరసింహారెడ్డి పాల్గొని విద్యార్థులకు అందించారు. ఎఎస్ డబ్ల్యూఓ నరసింహ రెడ్డి, విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ అన్నం సుబ్బారావు మాట్లాడారు. ఆయా హాస్టల్ వార్డెన్లు సీ. హెచ్. విద్యులత,ప్రవీణా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ కార్యాలయ సిబ్బంది పరమేశ్వర్ పాల్గొన్నారు .

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ నిర్వహించారు. కార్యాలయంలో ప్రవాస భారతీయులు పేరూరి శంకర్‌రావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ ఎస్ఐ జమాల్ ఖాన్ సుగుణ ఆయుర్వేద వైద్యనిర్వాహకులు కనకేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ తమ స్థానాల్లో ఉండి జీవనోపాధి పొందేందుకు కుట్టు మిషన్ ఎంతో ఉపయోగ పడతాయని ఆ బాటలో వారికి ఉచితంగా శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్ కూడా అందజేయడం లో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పొన్నగంటి మాధవి సఫలీకతురాలు అయిందని అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నేతృత్వంలో శిక్షణ పొందిన ఐదు మంది అర్హులైన మహిళలకు మిషన్లను అందజేశారు. సుగుణ వైద్యశాల నిర్వాహకులు మాట్లాడుతూ పేరూరు శంకర్రావు శ్రీ సాయి అందిస్తున్న సేవలను గుర్తించి మిషన్లను అందజేయడం అభినందనీయమని, భవిష్యత్తులో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మాధవి మహిళలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న శంకర్రావు సన్నిహితులు శ్రీనివాసరావు, శ్రావణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు వెయ్యి మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక దాదాపు 300 మందికి పలువురు సౌజన్యంతో అందజేశామని నేడు శంకర్రావు సౌజన్యంతో మిషన్లను అంద జేయడం ఆనందంగా ఉందని మాధవి పేర్కొన్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న దృశ్యం

క్రీడలతో పోటీతత్వం పెరుగుతుంది..

ప్రజాశక్తి-వరికుంటపాడు

క్రీడలతో పోటీతత్వం పెరుగుతుందని జిల్లా పశుగణాభివద్ధి శాఖ డైరెక్టర్ బాదం వెంకటనారాయణరెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ ంలో జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించగా దుత్తలూరు టీము విన్నర్ గాను, వరికుంటపాడు మండలం గణేశ్వరపురం టీం రన్నర్ గాను నిలిచారు. గెలుపొందిన వారిని ఆయనతోపాటు ఎంపీడీఓ చేవూరు శ్రీదేవి అభినందించారు.



క్రీడాకారులతో నాయకులు

'గొట్టిపాటి' చిరస్మరణీయులు

ప్రజాశక్తి-కావలి

రైతు జన బాంధవులు, కావలి మాజీ శాసనసభ్యులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కీర్తిశేషులు గొట్టిపాటి కొండప నాయుడు 22వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావులు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహం వద్ద గొట్టిపాటి కొండప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి హాజరై, వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వందల సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణుల సమక్షంలో సుబ్బానాయుడు మాట్లాడుతూ ఆయనకు తమ కుటుంబంతో ఉన్న సంబంధం మరువ లేనిదని, గొట్టిపాటి కొండప నాయుడు ఆశయాలను కొనసాగిస్తామని, రైతాంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తదుపరి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మ కూరు అర్బన్

పెన్షనర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పెన్షనర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె.సుధాకర్ రావు డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం మున్సిపల్ బస్టాండ్ వద్ద నుంచి ఆర్‌టిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతర సమస్యల పరిష్కరిం చాలని కోరుతూ ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం నాయకులు సుధాకర్ రావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణానంతరం రావలసిన డిఎ, అరియర్స్, 11వ పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని, మెడికల్ రీయింబర్స్ 2 లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో 75, సంవత్సరాలు నిండిన పెన్షనర్స్‌కు క్వాంటమ్ పెన్షన్ తగ్గించడం అన్యామని గతంలో ఇచ్చిన విధంగానే ఇవ్వాలని ఈ హెచ్ ఎస్ కార్డులకు రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రులలో వైద్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రావలసిన వైద్య ఖర్చుల బకాయిలు చెల్లించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో తాలూకా కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, రావు, నారయ్య, వైవి రమణయ్య, లక్క కష్ణ ప్రసాద్, వాగాల పెంచలయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

యానాదులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని చెర్లో వంగల్లు పంచాయతీ యానాది కాలనీలో గురువారం యానాదులతో ఆసంఘం రాష్ట్ర నాయకులు కెసి పెంచలయ్య ముఖాముఖి అనే కార్యక్రమం ద్వారా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1500 కాలనీలు ఉన్నాయన్నారు. వాటిలో నాలుగు లక్షల మంది యానాది సామాజిక వర్గానికి చెందిన వారు ఉండగా అందులో 1,80,000 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఇంత మంది యానాది సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నప్పటికీ రాజకీయంగా అభివద్ధి చెందలేకపోతున్నారు ఆవేదన చెందారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న యానాదుల అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన చెందారు. ముఖ్యంగా రానున్న ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం నుంచి యానాది సామాజిక వర్గానికి చెందిన తాను బరిలో నిలబడతానని తనకందరూ సహకరించాలని కోరారు ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనిగిరి రిజర్వాయర్ పరిధిలో చేపల వేట చేస్తున్న తమకు సొసైటీ సభ్యత్వం ఇప్పించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజాప్రతినిధులు యానాది కాలనీలలో సందర్శించి యానాదులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారిని ప్రజలుగా కూడా గుర్తించటం లేదని ఆవేదన చెందారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు మహిళ అధ్యక్షురాలు ఉష, స్థానిక నాయకులు యల్లంపల్లి శీనయ్య, ఇండ్ల శీనయ్య, మల్లిక వెంటేశ్వర్లు, యాకసిరి వెంకటరమణయ్య, కొమరగిరి కష్ణయ్య, ఇండ్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న కెసి పెంచలయ్య


ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ ఆనందరావ్ ఆధ్వర్యంలో ఉన్నతపాఠశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్ లోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. తహశీల్దార్ సీనియర్ ఓటర్లకు పూల మాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, 18ఏళ్ళు నిండిన యువతీ, యువకులు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుదంతో సమానమని దీనిని సక్రమంగా వినియోగించుకొనేలా ఓటర్లు చొరవ తీసుకోవాలని కోవూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి తెలిపారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం 14వజాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పూర్తిస్థాయిలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని మంచి దక్షత కలిగిన నేతను ఎన్నుకొనేందుకు ఈ ఓటు కీలకమని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటైందని అనంతరం 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ అనేది నామినేషన్ గడువు వరకు నమోదు చేసుకొనే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని మంచి దక్షత కలిగిన నేతను ఎన్నుకొనేందుకు ఈ ఓటు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధుసూధన్‌రావు, రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ సుధా, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, జయరాజ్, జ్యోతి, బిఎల్‌ఒలు, తదితరులు ఉన్నారు.



ఉదయగిరిలో సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సంగం

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కార్యాలయం నుంచి బస్ స్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌కి సన్మానం చేశారు. కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, ఆర్ఐ రాజ నారాయణ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

14వ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తహశీల్దార్ సానా శ్రీనివాసులరెడ్డి మాట్లాడారు. జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకా కుండా ఓటు వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం

రానున్న ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు చేత నిష్పక్షపాతంగా, పారదర్శంగా ఓట్లు వేయిం చేందుకు తమ వంతు కషి చేస్తామని ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వో శామ్యూల్ రెవెన్యూ సిబ్బందితో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ పౌరులుగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిజాయతీగా, పార దర్శకంగా జరిగేందుకు పని చేస్తామన్నారు.

కంపచెట్లు తొలగింపు...

ప్రజాశక్తి-వరికుంటపాడు : పంచాయతీలో కనియంపాడు గ్రామంలో పొలాల్లోకి వాహనాలు పోయే దారిలో రెండు వైపుల కర్ర తుమ్మ చెట్లు అడ్డుగా ఉన్నాయని వార్డు మెంబెర్ దర్శి నాగవేణి, గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లగా స్పందించి సర్పంచ్ జేసీబీ సహాయంతో దగ్గర ఉండిఇరువైపులా చెట్లు తొలగించి సమస్యకు పరిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో ఇలాంటి సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో పంచాయతీ అధికా రులకు లేదా తన దృష్టికైనా తీసుకొని రావాన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు దర్శి నాగేశ్వరావు, కొండేపోగు పుష్పరాజు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మర్రిపాడు: ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రికెట్ ఫైనల్ పోటీల్లో సింగనపల్లి గ్రామ క్రికెట్ జట్టుసత్తా చాటి జిల్లా క్రికెట్ పోటీలకు ఎంపికైంది .ప్రత్యర్థి జట్టు నెల్లూరు పాలెం జట్టుపై 9 పరుగులు తేడాతో విజయకేతనం ఎగురవేసింది. ఫైనల్లో గెలిచిన సింగనపల్లి జట్టుకి మండల ఎంపీడీఓ నాగమణి, తహశీల్దార్ ఆనంద రావు పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

బస్సు పాస్‌లు పంపిణీ


ప్రజాశక్తి-సీతారామపురం: అంధుల లిపి లూయీ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఈ నెల 4వ తేదీన నిర్వహించాల్సి ఉండగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమ సంఘం. అఖిలభారత సేవా సంస్థ (సక్షమ్) ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా 40 మంది వికలాంగులకు బస్ పాస్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సక్షమ్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఎం.పి. డి.ఒ భార్గవి, ఎంఇఒ. షేక్.మస్తాన్‌వలి, దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎ.రమణయ్య, ప్రధాన కార్యదర్శి ఓంకారం సుబ్బరాజు ఖాజావలి పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలిరూరల్ : కావలి మండల పరిధిలోని సింహపురి ఎక్స్‌ప్రెస్ వే ముసునూరు టోల్ ప్లాజా వద్ద గురువారం టోల్ ప్లాజా మేనేజర్ గణేష్ ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టోల్ ప్లాజా మేనేజర్ గణేష్ జాతీయ రహదారి పైన ప్రయాణించే వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు అనంతరం జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులకు సేఫ్టీ కోన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, కావలి రూరల్ ఎస్ఐ జయరాజ్, టోల్ ప్లాజా సిబ్బంది రహదారి భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సేవే 'కాకర్ల' ధ్యేయం

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని కష్ణంరాజు పల్లి రామాలయం వద్ద గురువారం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సంజీవని ఆరోగ్య రథం ద్వారా సుమారు 130 మంది గ్రామస్తుల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగు తుందన్నారు. సంజీవని ఆరోగ్య రథం కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటికి 245 రోజులు అయిందన్నారు. కార్యక్రమంలో పందిటి శ్రీనివాసులు, పందిటి శరత్ బాబు, గుడిమెట్ల రసూల్, అట్లూరి వెంకటరాజు పాల్గొన్నారు.



భూమిపూజ

ప్రజాశక్తి-కావలి: కావలి డివిజన్ పరిధిలోని రిటైర్డ్ రెవెన్యూ అధికారులకు కావలి తాలుకా కార్యాలయంలో కేటాయించిన భవన పున్ణ నిర్మాణ పనులకు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వి.కే.శీనా నాయక్ ప్రారంబించారు. ఈ కార్య క్రమానికి కావలి డివిజన్ అసిస్టెంట్ ఖజానాధికారి ఆర్.జగజ్జీవన్‌రామ్ జిల్లా కేంద్రం నుంచి జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యం నరసింహులు, ఉపాధ్యక్షులు పి.జనార్ధన రావు, ప్రధాన కార్యదర్శి ధూర్జటి వెంకట సుధాకర్ హాజరయ్యారు. కావలి డివిజన్లో శ్రీ జిల్లా ఉపాధ్యక్షులు సిరాజ్ మ్యెగల్ బేగ్, విశ్రాంత తహశీలుదార్లు ఎస్ఎ రహిమాన్, ఎస్. నాగేశ్వరరావు ఎస్.హరనాధ్, వెంకటేశ్వర్లు, మాల కొండారెడ్డి, శంకరం, ఎం. సుబ్రమణ్యం, ఎస్.బద్రినారాయణ, టి.మాల్యాద్రి పాల్గొన్నారు.



ప్రతిభా వంతులకు అభినందన

ప్రజాశక్తి-కొడవలూరు

బాలికా దినోత్సవం సందర్భంగా ఈ నెల 5న జిల్లా స్థాయిలో అన్నీ ప్రభుత్వ పాఠశాలల 8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు 'బాలికల హక్కులు–చట్టాలు' అనే అంశంపై వ్యాస రచన, డిబేట్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ మూడు విభాగాల్లోనూ గండవరం హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. వ్యాస రచనలో బి.సుచిత్ర, డిబేట్ వి.కష్ణ తేజ, పెయింటింగ్ బి.శివానీలు మొదటి బహుమతులు సాధించి రూ.5వేల వంతున నగదు బహుమతులు కైవసం చేసుకున్నారు. వీరిని ఆ పాఠశాలలో గురువారం ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహకాలందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మూడు విభాగాల్లోనూ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతులు సాధించడం పాఠశాలకే గర్వకారణమన్నారు. విద్యార్థులకు గైడ్ టీచర్గా వ్యవహరించిన కట్టా సురేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరి గుంజి నాగభూషణం. ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి

నాయీబ్రాహ్మణ సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఉదయగిరి నియోజకవర్గ సాధికార సమితి జిల్లా కమిటీ మెంబర్లు మైదుకూరు వెంకట సుబ్బయ్య, తాళ్లూరు రమణయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పలు సెలూన్ షాపుల్లో వారు కరపత్రాలు అందజేశారు. 2024 ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణులు ఏకమై తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రభుత్వ ఏర్పాటు కోసం కషి చేయాలని పిలుపు నిచ్చారు.

పంచాయతీ అభివృద్ధిపై గ్రామసభ


ప్రజాశక్తి-ఉదయగిరి

ఆర్లపడియ గ్రామపంచాయతీ అభివద్ధిపై గ్రామసభ సర్పంచ్ ఎం లక్ష్మీనారాయణమ్మ తిరుపతి రెడ్డి నిర్వహించారు. గురువారం స్థానిక ఆర్లపడియ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన సచివాలయ సిబ్బంది గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి కోసం ముఖ్యమైన పనులను గుర్తించేందుకు ఈ గ్రామసభ నిర్వహించామని అందులో ప్రతి పని గ్రామ అభివద్ధికి ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదన తయారు చేస్తున్నా మన్నారు. త్వరలోనే తీర్మానాలు చేస్తున్నా మన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ సిటిజన్ల అయిన ఓటర్లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆశ అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు

ప్రజాశక్తి-సీతారామపురం

వికసిత్ భారత్ వికాస్ కార్యక్రమాన్ని మండలంలోని పబ్బులేటి పల్లి పంచాయతీ బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు పిసి అల్లూరు రాజు పాల్గొని మాట్లాడుతూ ఉజ్వల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ లను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం అధికారులు వారి శాఖల పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదెయ్య, అగ్రికల్చర్ ఎఇఒ నారాయణ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చెన్నరాయుడు, విఆర్ఒ శామ్యూల్ తదితులున్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి వేమిరెడ్డి

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని నాగులవరం, బంగారుపాలెం, జువ్వలదిన్నే గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి నేటికీ 125 పైగా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. వాటర్ ప్లాంట్ల మెయింటినెన్స్‌లు కూడా తామే చూసుకుంటామని, రానున్న ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేస్తున్నానని, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఫోటీ చేస్తారని, నియోజకవర్గ ప్రజలు తమను ఆదరిస్తే నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బోగోలు మండలం వైసిపికి కంచుకోటని ప్రతి ఎలక్షన్ లో మంచి మెజార్టీని ప్రజలు అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో ఆదరించాలని, ఎంపి బరిలో ఉన్నారని చెప్పారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నారన్నారు. అటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి ,జడ్పిటిసి సభ్యురాలు కీర్తన, వైకాపా నేతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

బిఎల్‌ఒలకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ స్థాయి ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఆరు మంది బిఎల్‌ఒలకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి మె మెంటోతో ఘనంగా సత్కరించారు. కోవూరు మండలానికి సంబంధించి లేగుంటపాడు విఆర్ఒ ఎం. నాగేశ్వరరావు, కొడవలూరు మండలానికి సంబంధించి మహిళా పోలీస్ బి. మేరీ హెప్సీబా, విడవలూరు మండలానికి సంబంధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె. సావిత్రమ్మ, ఇందుకూరుపేట మండలానికి సంబంధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్ బి. ప్రవళిక, బుచ్చిరెడ్డిపాలెం రూరల్‌కు సంబంధించి వెల్ఫేర్ అసిస్టెంట్ మహతి, అర్బన్‌కు సంబంధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె. పూజిత అవార్డులు కైవసం చేసుకున్నారు.